వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 19 డిసెంబర్ 2023

## లోక కల్యాణం కోసం
# ఆకేపాటి తిరుమల పాదయాత్ర అభినందనీయం
### - ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి రూరల్, డిసెంబరు 18, ప్రభాతవార్త



తిరుమలకు చేరుకున్న జడ్పీఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి 21వ పాదయాత్రకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి స్వాగతం పలికారు. నాలుగు రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో అన్నమయ్య కాలిబాటన చేపట్టిన పాదయాత్ర దిగ్విజయం కావడం హర్షనీయమని అమర్‌నాథ్ రెడ్డికి పాదయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ యధుభూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.

# 49వ డివిజన్‌లో భవిష్యత్తుకు గ్యారెంటీ
### - 50 కుటుంబాలు టీడీపీలో చేరిక... - కడప టీడీపీ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి

కడప వైద్యవిభాగం, డిసెంబరు 18, ప్రభాతవార్త



కడప నియోజకవర్గం తెదేపాకు వస్తున్న క్రేజ్‌ని చూసి ఓర్వలేక పోతున్నా రని ఎమ్మెల్యే అంజాద్‌పై కడప టీడీపీ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఆమె, తెదేపా నాయకులు 49వ డివిజన్ ఆలంఖాన్‌పల్లెలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వ హించారు. ఇందులో భాగంగా ఆలంఖాన్ పల్లెలోని 50 కుటుంబాలు తెదేపాలో చేర డంతో వారికి ఆమె పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, రాజ, గంగిరెడ్డి, రామచంద్రారెడ్డి, భారత్ రెడ్డి, జాకీర్, పాలెంపల్లె సుబ్బారెడ్డి, రాజశేఖర్, చంద్రబాబు, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ జనరంజక పాలనలో
# సంక్షేమ పథకాల వెల్లువ
### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా



కడప డిసెంబర్ 18, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం జనరంజక పాలనలో సంక్షేమ పథకాల వెల్లువ తో ముందుకు సాగుతోందని సంక్షేమ పథకాల చరిత్ర సృష్టించారని ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.బి అంజాద్ బాష అన్నారు. సోమవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగం గా... 34వ డివిజన్ నసీమ సుల్తానా ఇంచార్జి అక్బర్ అలీ ఆధ్వర్యంలో కుమ్మర కుంట, 2వ పోలీసు స్టేషన్ పరిధిలోని పలు వీధులు, ప్రాంతాలను సందర్శిం చారు. తొలుత 2వ పోలీసు స్టేషన్ రోడ్డు నుండి ప్రారంభించారు. 147వరోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషాకు 34 డివిజన్ పరిధిలోని కాలనీవాసులు, అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు పూలమాలలతో, బాణసంచాతో ఘనంగా సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధం గా ప్రజలకు చేరుతున్నాయని అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నిం టినీ తిరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్‌జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డులోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ధి సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధి కారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదయాత్ర లో జగన్మోహన్ రెడ్డి పేదల కష్టాలు తెలుసుకొని వారి సంక్షేమం కొరకు నవ రత్నాల పథకాలను ప్రవేశపెట్టి ఎటువంటి అవినీతికి తావు లేకుండా పార దర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉన్నా ఇంత గొప్పగా పేదల గురించి ఆలోచించి సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. సంవత్సరంలో ప్రతినెల క్యాలెండర్ పద్ధతిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తు న్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా నూతన సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చి వాలం టీర్ల ద్వారా సంక్షేమ పథకాలను ఇంటి ముంగిటకు చేర్చామన్నారు. గత ప్రభు త్వాలు అవ్వతాతల గురించి ఆలోచన చేయలేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవ్వ తాత ముఖంలో చిరునవ్వు చూడాలని ప్రతినెల ఒకటో తేదీ ఉద యాన్నే తెల్లవారు జామునే ఇంటి తలుపుతట్టి వృద్ధాప్య పెన్షన్ అందజేస్తున్నామని తెలిపారు. అర్హత ఉండి ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాలు కోల్పోయి ఉంటే వారికోసం జగనన్నకు చెబుతాం కార్యక్రమాన్ని నిర్వహించి తిరిగి వారికి సం క్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నా రన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజ లందరికీ సంక్షే మ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిండు దీవెనలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు 34 వ డివిజన్ కార్పొటర్ నసీబా సుల్తానా, ఇంచార్జి అక్బర్ ఆలీ, మార్కెట్ యార్డు చర్మన్ బంగారు నాగయ్య యాదవ్, నాయకులు అఫ్జల్ ఖాన్, నరపురెడ్డి సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, పవర్ అల్తాఫ్, మహమ్మద్ ఖాళీక్ అలీ ఖాన్, అబ్దుల్ రౌఫ్, పస్తం అంజి, బాదుల్లా, షఫీఉల్లా, వేణు గోపాల్, సిహెచ్ సునీల్, గౌస్ పీర్, మహిళా నాయకురాల్లు, నసీమ సుల్తానా, మరియలు, పర్వీన్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజల పాలిట సంజీవని
# డాక్టర్ వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం
### కలెక్టర్ విజయ్‌రామరాజు






కడప డిసెంబర్ 18, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతో అమలు చేస్తున్న డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం సేవలు.. పేదల పాలిట సంజీవనిగా ఉపయోగపడు తున్నాయని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ప్రశంసించారు. సోమవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు వర్చువల్ విధానం ద్వారా "ఆరోగ్యశ్రీ మెగా అవగాహన" కార్యక్రమాన్ని.. నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లా.కలెక్టర్ వి.విజయ్ రామరాజుతోపాటు ఎమ్మెల్సీ రామచంద్రా రెడ్డి, మైదుకూరు, బద్వేలు ఎమ్మెల్యేలు ఎస్. రఘురామిరెడ్డి, డా. డి.సుధా, రాష్ట్ర మైనారిటీ వెల్ఫేర్ కమీషన్ మెంబర్ హిదాయతుల్లా, మైనరిటీస్ వెల్ఫేర్ ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ బాగ్దాదీ, జేసీ గణేష్ కుమార్, ఏఎస్పీ తుషార్ డూడీ, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ హాజరయ్యారు. అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ ద్వారా సామాన్య ప్రజల జీవితాలకు మరింత భరోసా కల్పించిందన్నారు. అనారోగ్యం బారిన పడ్డవారికి, వారి వైద్యానికి అయ్యే ఖర్చును భరించడమే కాకుండా, వారు పూర్తిగా కోలుకొనే వరకూ ఆరోగ్య ఆసరా నిస్తూ, దేశంలోని ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆరోగ్య ఖర్చు రూ.1000 దాటితే ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింపజేస్తున్న ప్రభుత్వం.. ఇప్పటి వరకు రూ.5,00,000 వరకు ఉన్న వ్యయ పరిమితిని ఇక నుండి రూ.25 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో జిల్లాలో 7.76 లక్షల మంది ఆరోగ్యశ్రీ కార్డుదారులకు మేలు చేకూరనుందన్నారు. ఈ నాలుగున్నర ఏళ్లలో జిల్లాలో 2,64,346 చికిత్సలు/తెరపీలకు గాను ఇప్పటి వరకు కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృత స్థాయిలో ప్రచారం చేసేందుకు, ప్రజల్లో అవగాహన పెంచేందుకు.. జిల్లాలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో మేలు చేకూరుతోందన్నారు. ఏదైనా కారణాలతో.. పేదలు అనారోగ్యానికి గురైతే.. ఆ కుటుంబానికి కొంత ఆర్థికంగా కూడా ప్రభుత్వం ఆసరాగా కల్పిస్తుండడం గొప్ప విషయం అన్నారు. అలాంటి పరిస్థితుల్లో ఆ రోగి పూర్తిగా కోలుకొనే వరకూ.. "వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ఆసరా" పథకం ద్వారా.. రోజుకు రూ.225 చొప్పున నెలకు రూ.5వేలు వరకూ ప్రభుత్వమే చెల్లించి ఆ రోగిని, కుటుంబాన్ని ఆదుకోవడం నిజంగా గొప్పవిషయం అన్నారు. కిడ్నీ డయాలసిస్, తలసేమి యా దీర్ఘకాలిక రోగులకు నెలకు రూ.10వేల వరకూ పింఛన్ అందిస్తూ.. వారి కుటుంబాలకు ఆరోగ్య ఆసరాతో పాటు.. ఆర్థిక బాసట కూడా కల్పిస్తోం దన్నారు. జనవరి 1వ తేదీ నుండి జగనన్న ఆరోగ్య సురక్ష 2వ దశ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, జెడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, సీపీవో వెంకట్రావు, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా. బాలాంజనేయులు, రిమ్స్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, డిసిహెచ్ఎస్ డా. హిమదేవి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

కడప డిసెంబర్ 18, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లాలో మూడు రోజులు పర్యటించే అవకాశాలు ఉన్నాయని.. జిల్లా పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లను ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీసి హాలులో రాష్ట్ర ముఖ్య మంత్రి జిల్లా పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లపై.. జేసీ గణేష్ కుమార్, నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, ఏఎస్పీ తుషార్ డూడీ, డిఆర్వో గంగాధర్ గౌడ్, పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 23, 24, 25 తేదీలలో జిల్లాలో పర్యటించే అవకాశం ఉందని, అధికారికంగా మినిట్ టు మినిట్ అందాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా అధికారులందరు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలన్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా.. బద్వేలు నియోజకవర్గం గోపవరం, కడప నగరం, ఇడుపుల పాయ, సింహాద్రిపురం, పులివెందులలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారన్నారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటనను విజయవంతం చేయడానికి జిల్లా అధికారులకు వివిధ బాధ్యతలను అప్పగించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రణాళికా బద్దంగా గట్టి ఏర్పాట్లు చేయాలని విధులను కేటాయించిన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలలో ఎస్.ఓ.పి. ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు.. పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ఆ మేరకు విధులను కేటాయించిన అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ.. ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లను పూర్తిచేసి విజయవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో.. కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, సిపివో వెంకట్రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 5లోపు ఓటర్ల
# ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా సిద్ధం చేయండి
### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా

కడప డిసెంబర్ 18, ప్రభాతవార్త




ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా 2024 ను ఎలాంటి పెండింగ్ లేకుండా సిద్ధం చేస్తున్నామని.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. సోమవారం రాజధాని అమరావతి నుంచి వీడియో కాన్పిరెన్సు ద్వారా.. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా -2024, ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా అధికారుల సందర్శన, ఈనెల 22 23 తేదీల్లో విజయవాడలో కలెక్టర్లు, ఎస్పిల్లుజిల్లా ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్)ముఖేష్ కుమార్ మీనా.. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పిల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ కార్యక్రమానికి.. కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి ఏ ఎస్పీ తుషార్ డూడితో కలసి కలెక్టర్, వి.విజయ్ రామరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఈవో ముఖేష్ మీనా.. ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ జాబితా పురోగతిని జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2024వ సంవత్సరం జనవరి 5న తుది ఓటర్ల ఎన్నికల సంక్షిప్త సవరణ జాబితాను సిద్ధం చేయాలన్నారు. అందుకు సంబంధించిన కార్యాచరణపై.. దిశానిర్దేశం చేశారు. విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల కమీషన్ విధి విధానాల మేరకు జిల్లాలో అన్ని కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. నిర్దేశిత లక్ష్యం మేరకు.. జిల్లాలో ఎలక్టోరల్ రోల్స్ యొక్క ప్రత్యేక ఓటరు సవరణ జాబితాను తయారీకి ప్రత్యేక దృష్టి సారించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ ఓ గంగాధర్ గౌడ్,ఓఎస్డీ రఘునాథ్,పోలీస్ అధికారులు, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ సూపరిడెంట్ జ్ఞానేంద్ర, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గురువుల గూడుపుఠాణి గుట్టురట్టు..



ఒబులవారిపల్లె, డిసెంబరు 18, ప్రభాతవార్త

చిలికి చిలికి గాలి వానలా మారిన ఇంటి పట్టాల బాగోతానికి తెరపడింది. కీలకంగా వ్యవహరించిన గురువుల గూడుపుఠాణి తారు మారైంది. రెవెన్యూ శాఖలోని ఇంటి దొంగల వ్యూహం అక్రమార్కుల అక్రమార్జనకు అడ్డుకట్టపడింది. సుమారు రూ.10కోట్లు విలువ చేసే ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడు పొలంలోని సర్వే నంబరు 19.08లో ఉన్న మూడు ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేసేందుకు సకల విధాలా ప్రయత్నించిన కొంత మంది రాజకీయ నాకులు వ్యూవహం బెడిసికొట్టింది. ఆ కబ్జా ప్రస్తుతానికి సద్దుమణిగింది. కడప-చెన్నై హైవేను అనుకుని ఉన్న ఆ భూమికి డిమాండ్ ఎక్కువగా ఉంది. మార్కెట్ విలువ ప్రకారం ఎకరా సుమారు రూ.4కోట్లు పలుకుతోంది. కొందరు నాయకులు అధికారులు ఆ భూమిపై కళ్లు పడ్డాయి. ఎలాగైనా స్వాహా చేయాలని వ్యూహరచనతో పక్కా ప్రణాళిక ప్రకారం పుల్లంపేట రిజిస్టర్ ఆఫీసులో కూడా కొన్ని పేర్లు రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపణలు లేకపోలేదు. అలాగే ఈ భూమి స్వాహాకు రెవెన్యూ అధికారులు అండదండలు రాజకీయ నాయకుల అండ మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కొంత మంది దళిత ప్రజా ప్రతినిధులను పంచాయతీ చోటా నాయకులు ద్వారా ఈ భూ కబ్జాలకు తెరలేపుతూ వీరు దళితులను బలి పశువులను చేస్తూ వీరు రాజకీయం చేస్తూ పెత్తనం చలాయిస్తూ అధికారులపై ఒత్తిడి తెస్తూ తప్పుడు పనులు చేయిస్తున్నారన్న విమర్శలు కోడై కూస్తున్నాయి. అంతే కాకుండా ఇరువురు ఉపాధ్యాయులు కూడా ఈ భూములు స్వాహాకు పూర్తి సహకారం అందిస్తున్నట్టు సమాచారం. గతంలో 20 నుంచి 30 మందికి ఉపాధ్యాయులకు 5 సెంట్లు చొప్పున రెవెన్యూ అధికారులు ఉపాధ్యాయ ఎన్జీవోస్ కాలనీ కింద కొందరికి రిజిస్ట్రేషన్ చేసి ఇంటి స్థలాలు ఇచ్చారని వారు కొంత మంది మృతి చెందగా మరి కొంత మంది బదిలీపై వెళ్తుండడంతో అటువంటి వారిని గుర్తించి వారి పట్టాలను కూడా స్వాహా చేసి కొత్తగా లేఅవుట్లు వేయించి 5 సెంట్లు 3 సెంట్లుగా చిత్రీకరించి ఎస్సీలకు 28, ఓసీలకు 12, బీసీలకు 18 మరి కొంత మందికి ఉపాధ్యాయులకు రాజకీయ నాయకులు బినామీ పేర్లతో కొన్ని ఇంటి స్థలాలను నమోదు చేసుకొని స్వాహాకు ప్రయత్నాలు సాగించారని గుసగుసలు వినపడుతున్నాయి. ఏది ఏమైనా పూర్తిగా ఇంటి పట్టాలపైన విచారణ చేపట్టి పోలీసు ల్యాబ్‌కు పంపించి పట్టాలపై నిగ్గు తేల్చి ప్రభుత్వ భూమిని కాపాడి అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత కమిటీ హాలుకు 20 సెంట్లు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం కమిటీ హాలు నిర్మించేలా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు చొరవ తీసుకొని కమిటీ హాలు నిర్మాణానికి సహాయ సహకారాలు అందించి భూ కబ్జాదారులపై కొరఢా చూపించాలని మండల నాయకులు దళిత మేధావులు సమతా సైనికులు, సీపీఐ, సీపీఎం, ప్రజా సంఘాలు చిన్నఓరంపాడు గ్రామస్థులు తదితరులు జిల్లా కలెక్టరు గిరీషను కోరుతున్నారు.

# తెలుగు దేశం పార్టీని ఆశీర్వదించండి
### రమేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో శాసనమండలి మాజీ చైర్మెన్ షరీఫ్



రాయచోటి,డిసెంబర్18, ప్రభాత వార్త :

రాయచోటి నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ సోదరులు వచ్చే ఎన్నికల్లో నిండు మనసుతో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని శాసనమండలి మాజీ చైర్మెన్ షరీఫ్ పిలుపునిచ్చారు. సోమవారం రాయచోటి పట్టణం నారాయణ కళ్యాణ మండపంలో మైనార్టీలతో రాయచోటి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా షరీఫ్ మాట్లాడుతూ దేశానికి ఆదర్శంగా ఉండేలా పేద ప్రజలను ఆదుకోవడదనికి ప్రభుత్వం ప్రైవేటు సంస్థలు ప్రైవేటు వ్యక్తులు ప్రజల భాగస్వామ్యంతో పేదరికం రూపుమాపడమే పిపోర్ కాన్సెప్ట్ అని వివరించారు. ఆటోమొబైల్ పర్సపల్ పై అధారపడిన మెకానికల్ కూడా ఐటీ ఉద్యోగుల మాదిరి ఎక్కువ ఆదాయం మంచి భవిష్యత్ ఉండేలా చర్యలు తీసుకుం టా అన్నారు. మైనార్టీల మనోభావాలు సమస్యలు తెలుసుకోవడానికి భవిష్యత్‌లో వాటి కోసం సరైన యాక్షన్ ప్లాన్ చేసేందుకే మైనార్టీలతో ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దేశంలో మైనార్టీలను ఎక్కువగా మోసం చేసిన పార్టీ జగన్ పార్టీ అని అన్నారు. తెలుగు దేశం ఆవిర్భావం నుండి ముస్లింలకు మేలు చేసే విధంగా మైనార్టీ కార్పోరేషన్ తీసుకువచ్చిందని తెలిపారు. ఎన్టీఆర్ మైనార్టీ మిషన్ తీసుకు వచ్చింది కూడా తెలుగు దేశం ప్రభుత్వమే అన్నారు. ఉర్దూబాషను రెండవ బాషగా చేసింది కూడా తెలుగుదేశం ప్రభుత్వమే నని తెలిపారు. అంతే గాకుండా కడపలో హజ్‌హౌస్‌లు నిర్మించి అన్ని సౌకర్యాలు కల్పించింది కూడా టిడిపి ప్రభుత్వమేనన్నారు. కర్నూల్‌లో ఉర్దూ విశ్వ విద్యాలయం ఏర్పాటు చేసింది కూడా టిడిపి ప్రభుత్వమే అని తెలిపారు. పేదల కోసం దుకాన్ పథకం తీసుకు వచ్చి మైనార్టీల అడపిల్లల పెళ్లిళ్ళు చేసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని ఎలాంటి నిబంధనలు లేకుండా దుల్హన్ పథకం కింద 50000లు అందించిన ఘనత చంద్రబాబుదే అన్నిరు. రంజాన్ తోఫాను అందిస్తామన్నారు. మైనార్టీల పథకాలకు డబ్బులు మాత్రం లేవని సాక్షి పత్రికకు మాత్రం 1000 కోట్లు రూపాయలు దోచి పెడుతున్నారని ఆరోపించారు. అనంతరం రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది రానివ్వను అని మీ ప్రాణానికి నాప్రాణం అడ్డేస్తాను తప్ప మీకు ఇబ్బంది రాని వ్వను కానీ సరైన సమయంలో మీరు సరైన నిర్ణయం తీసుకోండి అని తెలిపారు. ముఖ్యమంత్రి ఏమి చేస్తాడో ఎవరికీ అర్థంకాదు పిచ్చి తుగ్లక్ కంటే దారుణంగా తయారయ్యా దన్నారు. ముస్లింలకు అన్యాయం చేసి వారికి మంత్రి పదవి ఇచ్చా రంటే సరిపోతుందా చెప్పండి అని తెలిపారు. రాయచోటిలో అంగన్వాడీ టీచర్ పై దేశద్రోహం కేసు పెట్టారు జగన్ రెడ్డి ఓదార్పు యాత్ర ఏమైంది ఎంతో మంది మైనార్టీలు ప్రాణాలు కోల్పోతే ఒక్క కుటుంబాన్ని అయినా పరామర్శించాడా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కడపలో వ్యాపారి రూ.10కోట్లకు ఐపీ..!

కడప క్రైం, డిసెంబరు 18, ప్రభాతవార్త

కడప నగరంలోని ప్రముఖ వ్యాపారి రూ.10కోట్లకు ఐపీ పెట్టినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఎన్నో సంవత్సరాలుగా వివిధ రకాల వ్యాపారాలను నిర్వహిస్తూ సదరు వ్యాపార సంస్థ నిర్వాహకులు ఇటీవల ఆర్థికంగా నష్టపోయినట్లు దీంతో కోర్టులో ఐపీ దాఖలు చేసినట్లు తెలుస్తోంది. వారికి రూ.లక్షల నుంచి కోట్లలో రుణాలను ఇచ్చిన బాధితులు లబోదిబోమంటున్నారు.

### లోపలి పేజీల్లో

విద్యుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు : డిఎస్‌పి ...4లో

రైల్వే అండర్ బ్రిడ్జి పనులను పరిశీలించిన అధికారులు ...4లో

# సమాచార హక్కు సంఘం ఎగ్జిక్యూటివ్ మెంబరుగా వినాయక

కలికిరి, డిసెంబరు 18, ప్రభాతవార్త:



ఉమ్మడి చిత్తూరు జిల్లా సమాచార హక్కు సంఘం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరుగా కలికిరి మండలం గుండ్లూరు పంచాయతీ ఈతమాను వడ్డెపల్లెకు చెందిన దేరంగుల వినాయకను నియమిస్తూ సమాచార హక్కు చట్టం రాష్ట్ర సెక్రటరీ రవికుమార్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో వినాయక ఎగ్జిక్యూటివ్ మెంబరుగా బాధ్యతలు స్వీకరించారు. దేరంగుల వినాయక మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించి సమాచార హక్కు చట్టం ప్రజలకు అన్ని వర్గాల వారికి ఉపయోగపడేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో ఆర్థికాభివృద్ధి

సీపీఎం గంగాధర్



తంబళ్లపల్లె, డిసెంబరు 18, ప్రభాతవార్త:

ప్రకృతి వ్యవసాయంలో తక్కువ భూమిలో ఎక్కువ రకాల పంటలతో సేంద్రియ వ్యవసాయంతో ఆర్థికాభివృద్ధి సాధ్యమని ఐకేపీ ఏపీఎం గంగాధర్ సూచించారు. సోమవారం తంబళ్లపల్లె మండలం పరసతోపు పంచాయతీ బాలకవారిపల్లిలో ఏర్పాటు చేసిన వ్యవసాయ క్షేత్రంలో ఐకేపీ వీవో సభ్యులకు, ప్రకృతి వ్యవసాయంపై క్షేత్రస్థాయి అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో 30 సెంట్ల పొలంలో 23 రకాల ఆకు కూరలు, కూరగాయలు పంటలను పరిశీలించారు. ఈ ప్రకృతి వ్యవసాయంలో భూసారం పెంచడానికి పోషక విలువలు కలిగిన సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్టె ఎరువులు, ఆవుపేడ, ఆవు మూత్రంతో పిచికారి ద్రావాలతో పంటలు సాగు చేసే విధానాన్ని అధ్యయనం చేశారు. అనంతరం ఏపీఎం మాట్లాడుతూ మండలంలోని వీవో సభ్యుల ద్వారా సన్నకారు రైతులు సైతం తక్కువ భూమిలో ఎక్కువ సేంద్రియ ఎరువులతో పంటలు సాగు చేసుకొని తద్వారా వచ్చిన దిగుబడి మార్కెటింగ్ ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు భవానీ శంకర్, ఆదిలక్ష్మి, అంషీర బేగం, ఎంపీఎం తులసి, ప్రకృతి వ్యవసాయ సలహాదారులు రఘునాథ్, రాజు, సునీత, రెడ్డప్ప, నిజాం, సుగుణ, సిద్దమ్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్షపై అవగాహన



తంబళ్లపల్లె, డిసెంబరు 18, ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం మరోమారు విజయవంతం చేయడానికి అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి సూచించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో సురేంద్రనాథ్, కోసువారిపల్లి మెడికల్ ఆఫీసర్ అనుపమలు మాట్లాడుతూ గత జగనన్న సురక్ష కార్యక్రమాల ద్వారా మండలంలోని 21 పంచాయతీలలో జరిగిన వైద్య శిబిరాలలో వందలాది మంది రోగులు వైద్య శిబిరాల విజయవంతానికి వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ ఉద్యోగులు పూర్తిస్థాయిలో సహకరించారని కొనియాడారు. త్వరలో జరిగే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మారుమూల గ్రామాలలోని నిరుపేద రోగుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా పని చేద్దామన్నారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ఇచ్చిన సందేశ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్పందనా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి



మదనపల్లె, డిసెంబర్ 18 ప్రభాతవార్త :

స్పందనాలో ప్రజలు విన్నవించిన సమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపల్ స్పందనాలో ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, కమీషనర్ ప్రమీలకు పట్టణ ప్రజలు పలు సమస్యలను విన్నవించారు. ప్రధానంగా పట్టణంలనో మురుగునీరు, వీధిదీపాలు, పారిశుద్ధ్యం, మురుగునీటి కాలువలు, కుక్కలబెడదపై సమస్యలను ప్రజలు విన్నవించారు. అంతేకాకుండా పట్టణంలో వివిధ సమస్యలపై ప్రజలు స్పందనాలో విన్నవించారు. ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు విన్నవించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటామన్నారు. కార్యక్రమంలో టిపిఎస్ జగదీశ్వర్‌రెడ్డి, ఆర్ఓ నాగేశ్వర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ములకలచెరువు ఎంపిడిఓగా పోలప్ప



ములకలచెరువు, డిసెంబర్ 18 ప్రభాతవార్త :

ములకలచెరువు ఎంపిడిఓగా పోలప్ప సోమవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ గిరీషా ఆదేశాల మేరకు పదవీబాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ పోలప్ప మాట్లాడుతూ మండలంలోని అధికారుల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా మండలంలోని ప్రజలసమస్యలపై మండల పరిషత్ కార్యాలయానికి వస్తే ఆ సమస్యలు పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటానని తెలిపారు.

# బాల్యవివాహాలు చట్టరిత్యానేరం

శిశుసంక్షేమశాఖ డైరెక్టర్ సుజాత




మదనపల్లె, డిసెంబర్ 18 ప్రభాతవార్త :

బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని సిడిపిఓ సుజాత తెలిపారు. సోమవారం ఐసిడిఎస్ కార్యాలయంలో బాల్య వివాహల నిర్మూళనకు మండలస్థాయి అధికారుల సమన్వయ సమావేశం పోర్డు సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సిడిపిఓ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూళన కోసం ప్రభుత్వం అనేక చట్టాలను అమలు చేస్తోందన్నారు. అమ్మాయిలకు 18 ఏళ్ళు నిండకనే వివాహాలు చేస్తున్నారన్నారు. రట్టరిత్యా నేరమని తెలిసినా బాల్యవివాహాలకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికే కలెక్టర్ ఆదేశాల ప్రకారం కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. ప్రతి ఒక్కరూ బాల్యవివాహాలపై అవగాహన పొందాలన్నారు. అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఓ లక్ష్మి మాట్లాడుతూ చిన్నవయస్సులో వివాహాలు చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలపై అవగాహన పొందాలన్నారు. ఈకార్యక్రమంలో సిఎంఎం రవి, సూపర్‌వైజర్లు, మండల కోఆర్డినేటర్ రాధా, సంపూర్ణ, నరిసంహులు, లక్ష్మి, అల్తాఫ్‌లు పాల్గొన్నారు.

# వెలుగుస్కూల్‌లో దివ్యాంగులకు అన్నదానం



మదనపల్లె, డిసెంబర్ 18 ప్రభాతవార్త:

పట్టణ సమీపంలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో వృద్దులు, దివ్యాంగులకు సోమవారం అన్నదానం నిర్వహించారు. టి.క్రిష్టారెడ్డి అన్నదానం నిమిత్తం రూ.17వేలు విరాళంగా అందజేశారు. ఎంఈఓ కార్యాలయం నందు సిఆర్‌పిగా విదులు నిర్వహిస్తున్న రెడ్డిశేఖర్ ద్వారా విరాళాన్ని అందజేశారు. అదే విధంగా మార్పూరి వెంకటస్వామి నాయుడు వర్ధంతి సందర్భంగా వెలుగుస్కూల్‌లో వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

# రామసముద్రం టు తిరుమల పాదయాత్ర

రామసముద్రం, డిసెంబర్ 18 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంకు చెందిన వెంకటేశ్వస్వామి మాల ధరించిన భక్తులు తిరుమలకు పాదయాత్రగా బయలుదేరారు. సోమవారం దిన్నెపల్లె గెవితిమ్మరాయ ఆలయం నుంచి పూజలు నిర్వహించి పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది వైకుంఠ ఏకాదశి సందర్బంగా మండలం నుంచి వేంకటేశ్వరస్వామి భక్తులు, వైకుంట ఏకాదశి రోజులన చేరుకొని స్వామివారిని దర్శించుకోనున్నారు.

# కరాటే పోటీల్లో తిరుమలరెడ్డిపల్లె విద్యార్థి

రామసముద్రం, డిసెంబర్ 18 ప్రభాతవార్త :



మండలంలోని విద్యార్థులు బెంగుళూరులోని సిఎంఆర్‌హాల్‌లో సోటాకప్ వారి ఆద్వర్యంలో కరాటే కుస్తీ పోటీలు నిర్వహించారు. మండలంకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. పెద్దకుపల్లె గ్రామ పంచాయితీ తిరుమలరెడ్డిపల్లె గ్రామానికి చెందిన వైసిపి మైనార్టీ నాయకులు సర్దార్‌బాషా కుమారుడు బాబా పక్రుద్దిన్ ఈ పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచాడు. ఈ విద్యార్థిని కరాటే మాస్టర్ మంజునాథ్ అభినందనలు తెలిపారు. ఈ పోటీల్లో ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులను ఏపి కరాటే అసోసియేషన్ అధ్యక్షులు రామచంద్ర వీరనిని అభినందించారు.

# సమస్యలు పరిష్కరించడానికి పల్లెబాట

ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి




ములకలచెరువు, డిసెంబర్ 18 ప్రభాతవార్త :

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడానికి పల్లెల్లో పర్యటిస్తున్నట్లు తంబళ్ళపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని బూచిపల్లె, సంపతికోట పంచాయితీలో పర్యటించారు. బూచిపల్లె చెన్నకేశవ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాసమస్యలను అడిగి తెలుసుకొన్నారు. సమస్యలనుపరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మహమూద్, డ్రిప్ రమణ, రామిరెడ్డి పాల్గొన్నారు.

# ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా భారత్

– ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మీ

సంబేపల్లె, డిసెంబరు 18, ప్రభాతవార్త:



ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా భారత్ 2047 సంవత్సరానికి నిలుస్తుందని ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మి తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా సోమవారం సంబేపల్లె రౌతుకుంట గ్రామాలలో 17 రకాల సంక్షేమ పథకాల గురించి దేశం సాధించిన సాధించాల్సిన లక్ష్యాల గురించి వ్యాన్ ద్వారా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలచే సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు నడిస్తే మరింత అభివృద్ధి సాధించవచ్చు న్నారు. ఉజ్వల పథకం కింద లబ్ధిదారులకు మంజూరైన గ్యాస్‌స్టౌవ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహులు, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు రేపన శివప్రసాద్, సర్పంచ్ చిదంబరరెడ్డి, ఈవో ఆర్డీ రవీంద్ర, అధికారులు, ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదంపై ఉచిత అవగాహన సదస్సు



పీలేరు, డిసెంబరు 18 ప్రభాతవార్తః

పట్టణంలోని షీ యోగా కేంద్రం మరియు సురక్ష ఆయుర్వేదం పై ఉచిత అవగాహన సదస్సు, మోకాళ్ల నొప్పులకు చికిత్సలు విజయవంతంగా నిర్వహించబడినవని షీ సంస్థ నిర్వాహకురాలు డాక్టర్ పీవీఎస్ లక్ష్మీ ఒ ప్రకటనలో తెలిపారు. విజయవాడ నుంచి డాక్టర్ పూర్ణ రాజేశ్వరి మోకాళ్ల అరుగుదలకు అపరేషన్ లేకుండా ఆయుర్వేద పంచకర్మ చికిత్సల గురించి శిబిరం నిర్వహించడం జరిగింది. ఈశిబిరంలో 30 మందిపైన హాజరై మోకాళ్ల నొప్పులు ఎందుకు వస్తున్నాయి. అదిక బరువుకు గల కారణాలు ఏంటి ఎలాల నివారించుకోవాలి, హార్ మోనెల్ ప్రాబ్లమ్స్ కూడా ఆయుర్వేద పంచకర్మ చికిత్సల తోటి ఎలా తగ్గించుకోవాలి, ముఖ్యంగా మోకాళ్ల నొప్పులు ఉన్న వాళ్లకి నొప్పులు సులభంగా ఇక్కడ సెంటర్‌లోనే చికిత్స చేసి తగ్గేలా జరిపిస్తామన్నారు. పంచకర్మ చికిత్సలు వలన మోకాళ్ల అరిగిపోయిన మెడ ఆగిపోయిన వాటికి కూడా చాలా చక్కగా చేయించుకోవచ్చునని డాక్టర్ పూర్ణరాజేశ్వరి అవగాహన కల్పించడంతో పాటుగా ఆహారం గురించి ఆహారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలిపారు. పీలేరు పరిసరప్రాంతాల ప్రజలు ప్రతి నెల జరిగే ఈక్యాంపుకు హాజరై నిత్యం మన షీ దివ్య యోగ విద్యాలయంలో జరిగే ట్రీట్మెంట్ ద్వారా సాంతన పొందవచ్చునని తెలియజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా వ్యాస యూనివర్శిటీ నుంచి మొదటిబ్యాచ్ యోగా ఇన్‌స్ట్రక్టర్ కోర్సు పూర్తి చేసుకున్న యోగా సాధకులకు సర్టిఫికేట్లు డాక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగిందని తెలియజేశారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి



మదనపల్లె, డిసెంబర్ 18 ప్రభాతవార్త :

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకాచలపతి తెలిపారు. సోమవారం పట్టణంలోని 12వ వార్డులో వైఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత వైస్‌ఛైర్మెన్ సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నిరుపేదల సంక్షేమం కోసం నవరత్న పథకాలను ప్రవేశపెట్టారన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్దిని చూసి మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్‌ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. అర్హులుగా ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. పథకాలతో పాటు విద్యా, వైద్యం అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కిందన్నారు. అనంతరం ఎస్‌బిఐ కాలనీ సచివాలయ పరిధిలో వైఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ నూర్‌అజాం, కౌన్సిలర్లు డిష్ రామక్రిష్టారెడ్డి, ఎస్‌వి.రమణ, బేబీవెల్‌కం చంద్రశేఖర్, ఈశ్వర్‌నాయక్, నాయకులు గుండ్లూరు రఫి, షరీఫ్, ఇర్ఫాన్‌ఖాన్, రహీం, రవి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జగన్ పాలన మైనారిటీలకు స్వర్ణయుగం

రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్


పీలేరు, డిసెంబరు 18 ప్రభాతవార్తః



సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన ముస్లీం మైనారిటీలకు స్వర్ణయుగమని రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. సోమవారం కలికిరిలో ఉని ఉర్దూ అకాడమి కంప్యూటర్ శిక్షణ కేంద్రం గ్రంథాలయాలను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని ఒక విధానంగా అమలు చేస్తున్నది వైసీపీ ప్రభుత్వమేనని, గత తెదేపా లో సామాజిక న్యాయం మాటలకే పరిమితమైందన్నారు. తెదేపా పాలనలో మైనారిటీ మంత్రి లేకుండా నాలుగున్నర ఏళ్ల పాటు ప్రభుత్వాన్ని నడుపగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తొలి క్యాబినేట్‌లోనే మైనారిటీలకు అత్యున్నతమైన ఉప ముఖ్యమంత్రి పదవిని ఇచ్చారని, అలాగే శాసనమండలిలో డిప్యూటీ ఛైర్మన్ పర్సన్ పదవి ఇచ్చారన్నారు. నలుగురిని ఎమ్మెల్యేలుగా, మరో నలుగురిని ఎమ్మెల్సీలుగా చేయడమే కాకుండా 13 రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ ఛైర్మన్ పదవులును మైనారిటీలకు ఇచ్చారని మసీదుల మౌజన్లు, ఇమామ్‌లు వేతనాలను పెంచడం జరిగిందన్నారు. ఉర్దూ బాషను రాష్ట్ర వ్యాప్తంగా ద్వితీయ అదికార బాషగా అమలు చేసిన ఘనత కూడా సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అంతేకాకుండా కార్పోరేషన్లు, మున్సిపాలిటీలు ఛైర్మన్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, రాష్ట్ర స్థాయి కార్పోరేషన్ డైరెక్టర్ల పదవులు తదితర రాజకీయ పదవుల్లో సముచిత స్థానాన్ని కల్పించి మైనారిటీలను గుండెల్లో పెట్టుకున్న నేత సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ముస్లీం మైనారిటీలను తమ కుటుంబ సభ్యులతో సమానంగా ఆదరిస్తున్నారని మసీదులు, దర్గాలు, పీర్లచావిళ్లు, కబరస్థానాల్లో అభివద్ది పనులకు ఎంపీ నిధులను కేటాయించి ముస్లీం మైనారిటీల సామాజిక అభివద్దికి అమితంగా సేవలందిస్తున్నట్లు తెలిపారు. ముస్లీం మైనారిటీలు వైసీపీని ఆదరిస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలకు అండగా నిలుస్తారన్నారు. తెదేపా మోసాలను మాయ మాటలను ముస్లీంలు ఎప్పటికి నమ్మరని తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉపాధి ఉద్యోగ కల్పనకు అధిక ప్రాధాన్యత

పీలేరు, డిసెంబరు 18 ప్రభాతవార్తః



స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ఉపాధి ఉద్యోగ కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. సదర్ ల్యాండ్‌గ్లోబల్ కంపెనీకి కళాశాలకు చెందిన ఐదు మంది విద్యార్థులు 3.5లక్షలు వార్షి వేతనంతో ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఈసందర్భంగా తెలియజేశారు. తిరుపతికి చెందిన సత్య ఇన్‌ఫోటెక్ కంపెనీ ద్వారా ఈవిద్యార్థుల ఎంపిక జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సత్య ఇన్‌ఫోటెక్ ఎండీ గిరీష్‌కుమార్‌ను అభినందించారు. కళాశాల విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇంటర్‌షిప్ ఏర్పాటు, ఉద్యోగ కల్పన అంశాలకు సంబంధించి సత్య ఇన్‌ఫోటెక్ కంపెనీతో కళాశాల అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈసందర్భంగా ఒప్పంద పత్రాలను కళాశాల ప్రిన్సిపాల్, సత్యఇన్‌ఫోటెక్ ఎండీ గిరీష్ కుమార్ పరస్పరం అందజేసుకున్నారు. ఈసందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కవిత, శ్రీనివాసులురెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు మండల స్థాయి సైన్స్ ఫెయిర్

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 18, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె ఏపీ మోడల్ స్కూల్‌లో మంగళవారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి తెలిపారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు వారి పాఠశాలలో ప్రథమంగా నిలిచిన ఎగ్జిబిట్స్‌తో పాల్గొనాలన్నారు. మండల స్థాయికి ఎంపికైన ఎగ్జిబిట్స్‌ను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. మండల స్థాయి సైన్స్ ఫెయిర్‌కు మండలంలోని అన్ని జడ్పీ ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు, విద్యార్థులతో హాజరుకావాలని ఆయన తెలిపారు.

# ఉపాధి హౌసింగ్ పై ఇంటింటా సర్వే

కలకడ, డిసెంబరు 18 ప్రభాతవార్తః



ఉపాధి హౌసింగ్ పై ఎస్సార్పీ భాస్కర్ ఆధ్వర్యంలో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారు. 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి నెల వరకు రూ.6.31కోట్లు విలువైన పనులపై ఆడిట్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ పరమేశ్వరరెడ్డి తెలిపారు. పంచాయతీ రాజ్ సచివాలయాలు హౌసింగ్ పండ్ల తోటలు పెంపకం పింఛన్లు తదితర అంశాలపై సర్వే జరుగుతుందని తెలిపారు. సర్వేలో వాస్తవాలు వెలికితీయాలని ఆడిట్ సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు. మండలంలోని 15 పంచాయతీలలో మూడు టీంలుగా ఆడిట్ సిబ్బంది తనికీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపీవో చెన్నకేశవులు పాల్గొన్నారు.

# జైభీంపండుగసభను విజయవంతంచేయండి

బిఎఎస్‌కన్వీనర్ ముత్యాలమోహన్



పెద్దమండ్యం డిసెంబర్ 18 ప్రభాతవార్త

భారతీయ్యఅంబేద్కార్ యువసేన ఆవిర్భవించి 11సంవత్సరాలు అవుతున్న సుభస oదర్భంగా ఈనెల20న రాయచోటిన్యూఆర్ఆర్ కళ్యాణమండంనందు జైభీంపండుగసభను విజయవంతంచేయాలని అన్నమయ్యజిల్లా భారతీయ అంబేద్కార్‌సేన కన్వీనర్ ముత్యాలమోహన్ అన్నారు. సోమవారంపెద్దమండ్యం అంబేద్కార్ సర్కిల్‌నందు కరపత్రాలను ఆవిష్కరించారు. 2012డిసె oబర్12న ఆవిర్భవించి నప్పటినుండి భారతదేశమూల సంస్కృతిని పరిరక్షించడానికి వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న సామాజికన్యాయప్రస్థానానికి కొనసాగింపుగా భారతయఅంబేద్కార్‌సేన ఆవిర్భవించిందన్నారు. అంబేద్కార్ ఆలోచనవిధానం సాంఘీకాఆర్థిక అసమానతలను రూపుమాపడంద్వారా ఆర్థికసమానత్వం, శాంతియుతపరివర్తన, రక్తపాతరహిత ఉద్యమాలద్వారా రాజ్యస్థాపన లక్ష్యాలుగాపని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, ఆంజనేయులు, నాగేంద్ర, సూరి లక్ష్యమన్న, రామలక్ష్మణ, శివమణి, తదితరులు పాల్గొన్నారు.

# వార్డుబాట కార్యక్రమంలో పారిశుద్ధ్యం



పీలేరు , డిసెంబరు 18 ప్రభాతవార్తః

స్థానిక అజంతా టాకీస్ రోడ్డు పటేల్ వీధి సుందరరాజుల వీధి , తిలక్ రోడ్డు నందు చిన్న కాలువలు వీధుల్లోని చెత్త వీధిలైట్లు నీటి సమస్యలు పరిష్కరిస్తూ వార్డుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సర్పంచి జీనత్‌షఫీ, ఈవో ప్రసాద్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవి, జనరల్ మైనారిటీ సెక్రటరీ ఏఎస్ హుమయూన్, వార్డు మెంబరు శ్రీనాథ్‌రెడ్డి, వైసీపీ యూత్ నాయకులు జావిద్, ఏపీ టూరిజం నెంబరు షాకీర్ , సచివాలయ సిబ్బంది వలంటీర్లు, గహసారథులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవతా సంస్థకు రూ.5వేలు విరాళం

పీలేరు, డిసెంబరు 18 ప్రభాతవార్తః

పట్టణంలోని విశ్రాంత హెచ్‌ఎం మునిరత్నం మనువరాలు జి.హేశిత పుట్టిన రోజు సందర్భంగా మానవతా సంస్థకు సోమవారం రూ.5వేలు విరాళంగా అందజేశారు. ప్రతి సంవత్సరం బాలిక పుట్టిన రోజు ఏదో ఒక సంస్థకు విరాళం ఇవ్వడం ఆనవాయితీగా వస్తూ ఈరోజు వారి కుటుంబ సభ్యులచే మానవత సంస్థకు అందజేయడం జరిగింది. ఉదారతతో సేవా దక్పథంతో మంచి కార్యక్రమానికి విరాళం ఇచ్చిన దాతలకు మానవత సంస్థ కమిటీ సభ్యులు ఛైర్మన్ రామచంద్ర అభినందనలు తెలియజేశారు.

# శివాలయంలో ఘనంగా పూజలు

రామసముద్రం, డిసెంబర్ 18 ప్రభాతవార్త :

మండలంలోని పెద్దకురప్పల్లె పంచాయితీ తిరుమలరెడ్డిపల్లె గ్రామ సమీపంలోని నడింపల్లి రోడ్డులో ఉన్న పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కండెక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి దంపతులు స్వామివారికి ఉదయం పుష్పలంకరణ అర్చనలు, అభిషేకాలు నిర్వహించడం జరిగింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అయ్యప్పస్వామి ఆలయ ఛైర్మెన్‌పై చర్యలు తీసుకోండి

సబ్‌కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా




మదనపల్లె, డిసెంబర్ 18 ప్రభాతవార్త :

పట్టణంలో ప్రధాన ఆలయంగా ఉంటున్న అయ్యప్పస్వామి ఆలయ ఛైర్మెన్ రెడ్డప్పరెడ్డి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని బహుజన యువసేన నేతలు డిమాండ్ చేశారు. సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన యువసేననాయకులు పునిత్ మాట్లాడతూ ఆలయంలనో అన్నదానం పేరిట భక్తులు ఇచ్చే విరాళాలను ఛైర్మెన్ స్వాహా చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. భక్తుల పేరిట దోపిడి చేస్తున్న ఛైర్మెన్‌పై దేవాదాయశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమాలతో పాటు ఆలయ నిర్వహణలో కూడా పలు అవకతవకలు జరుగుతున్నాయన్నారు. ఎంతో పవిత్రంగా అయ్యప్పమాల ధరించే భక్తులను కూడా అమర్యాదగా ఛైర్మెన్ మాట్లడడం జరుగుతోందన్నారు. వెంటనే ఛైర్మెన్‌పై చర్యలు తీసుకొని భక్తులకు న్యాయం జరగాలన్నారు. అనంతరం స్పందనాలో ఆర్డీఓ ఎంఎస్.మురళికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు హరీష్, చిరంజీవి, సుధాకర్, బాలు, పూర్ణ, హేమంత్, నాయుడు, కేశవ, మల్లేనాయక్, అయ్యప్పస్వామి భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ పొదుపు ప్రతి ఒక్కరి భాధ్యత

### ఎఈ చిన్నయ్య



**గోపవరం,డిసెంబర్ 18 ప్రభాతవార్త;**

విద్యుత్ పొదుపు ప్రతి ఒక్కరి భాధ్యత అని విద్యత్ శాఖాధికారి చిన్నయ్య అన్నారు.జాతియ్య ఇందన పొదుపు కార్యక్రమాన్ని ఈ నెల 14 నుంచి 20 వరకూ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే, ఇందులో బాగంగా సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడతూ విద్యుత్ పొదుపుగా వాడే విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహణను పెంపొందించుకోవాలన్నారు.ప్రధానంగా ఎల్ఈడి బల్బులు,ఫైవ్‌స్టార్ రేటింగ్ కల్గిన పరికరాలను ఉపయోగించుకోవాలన్నారు.అదే విదంగా అవసరమైన కెపాసి కెపాసిటర్స్‌ను వాడితే విద్యుత్ పొదుపు సాద్యం అన్నారు. అవసరం లేని సమయంలో స్విచ్‌లను ఆఫ్ చేయాలని ప్రజలను కోరారు.జాతియ్య ఇందన పొదుపు కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.అదేవిదంగా విద్యుత్ ప్రమాదాలు పట్లా అప్రమత్తగా ఉండి తగిన జాగ్రత్తలు వహించాలన్నారు.

# మైనార్టీ హక్కుల దినోత్సవం

**కడప లీగల్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కంసీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ మైనార్టీ హక్కుల దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ బాలుర హైస్కూలులో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని మైనార్టీ వర్గాల హక్కులను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం డిసెంబరు 18న మైనార్టీ హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. ప్రస్తుతం మైనార్టీల శాతం దేశంలోని మొత్తం జనాభాలో 19.3% ఉంది. మైనార్టీల హక్కుల దినోత్సవం లక్ష్యంగా మైనార్టీల హక్కుల దినోత్సవం స్వేచ్ఛ మరియు సమాన అవకాశాలను మైనార్టీలకు అలాగే ఆ హక్కులపై అవగాహన పెంచుకోవడం, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు మరియు పార్సీలు నేషనల్ కమిషన్ ఫర్ మైనార్టీస్ చట్టం 1992లోని సెక్షన్-2(సి) ప్రకారం మైనార్టీ కమ్యూనిటీలుగా ప్రకటించబడ్డారని తెలిపారు. భారతదేశంలోని భాషా మైనార్టీల కోసం ప్రత్యేక అధికారి కార్యాలయాన్ని సృష్టించిందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి శాంత, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, పి.మణోహర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, హెడ్మాస్టర్ శ్రీమతి కె.పుష్పలత, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమాలు

**లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 18, ప్రభాతవార్త:**

అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఉద్యమాలు ఆగవని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధ్యక్షురాలు సుకుమారి పేర్కొన్నారు. అంగన్‌వాడీలు నిరవదిక సమ్మె సోమవారం 7వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం జగన్ పాదయాత్రలో అంగన్‌వాడీ వర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26వేలు, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

# పేదలు ఆరోగ్యశ్రీని వినియోగించుకోవాలి



**దువ్వూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త:**

పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించే విషయంలో మరిన్ని సౌకర్యాలు కలల్పిస్తూ డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టారని దానిని పేద ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్యలు అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆరోగ్యశ్రీపై జరిగిన వీడియోకాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. అనంతరం అక్కడ వైద్యసిబ్బందితో మాట్లాడుతూ ప్రస్తుతం ఆరోగ్యశ్రీ కింద రూ.25లక్షల వరకు ఉచిత వైద్యం అందించేందుకు జీవో జారీ చేశారన్నారు. అలాగే నూతన ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఆపరేషన్ అయిన తరువాత రోజుకు రూ.225 చొప్పున నెలకు రూ.5వేలు చెల్లిస్తూ ఆరోగ్య ఆసరా కలల్పిస్తున్నారన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని సుఖంగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, వైద్యాధికారి సురేష్‌బాబు, సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుష్టపాలనకు చరమగీతం పాడండి



**దువ్వూరు, డిసెంబరు 18, ప్రభాతవార్త:**

ప్రస్తుత ప్రభుత్వం దుష్టపాలన కొనసాగిస్తోందని దీనికి చరమగీతం పాడాలని మైదుకూరు తెదేపా ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. మాచనపల్లెలో వెంకటరమణ, మరో 50 కుటుంబాలు తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం పరిపాలన చేయడంలో అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. ఇసుక, మట్టి దోపిడీ కొనసాగిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. బడుగు, బలహీన వర్గాలపై దాడులు అధికమయ్యాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు న్యాయం జరుగుతుందని చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ వెంకటరమణారెడ్డి, రామసుబ్బారెడ్డి, సంజీవ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పోలతల క్షేత్రంలో టెంకాయలు, కొబ్బరి చిప్పల వేలం పాట



**పెండ్లిమర్రి, డిసెంబరు 18, ప్రభాతవార్త:**

పెండ్లిమర్రి మండలం గంగన్నపల్లె పంచాయతీ పోలతల క్షేత్రంలో సోమవారం కడప దేవరాయశాఖ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్, కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసులు, ఛైర్మన్ అంబటి నాగమల్లారెడ్డి, మాజీ ఛైర్మన్ అంబటి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో టెంకాయలు కొబ్బరి చిప్పలు టోల్‌గేట్ వేలం నిర్వహించడం జరిగింది. టెంకాయలు వేలం పాటలు విడి దినాలకు రూ.6.76లక్షలు పాడారు, టోల్‌గేట్ మహాశివరాత్రి మూడు రోజులకు గాను రూ.2లక్షలు, టోల్‌గేటు విడి దినాలకు రూ.3.10లక్షలు, కొబ్బరి చిప్పలు రూ.5.41లక్షలుకు, తలనీలాలు, టెంకాయలు వాయిదా పడినట్లు వారు తెలిపారు.

# ఆర్టీసీ ఆదాయాభివద్ధికి అందరం కలిసి పనిచేయాలి

### కడప జోన్ ఈడీ చెంగల్‌రెడ్డి



**పీలేరు, డిసెంబరు 18 ప్రభాతవార్తః**

ఆర్టీసీ ఆదాయాభివద్ధికి అందరం కలిసి పనిచేయాలని కడప ఆర్టీసీ జోన్ ఈడీ చెంగల్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక డిపో కార్యాలయంను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా గ్యారేజీ నందు ఉద్యోగులతో మాట్లాడుతూ ఉద్యోగులందరూ కలిసి సమన్వయంగా క్రమశిక్షణతో పనిచేస్తూ సంస్థ అభివద్ధికి తోడ్పడాలని అన్నారు. కార్గో సేవలు ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు. అరుణాచలంకు ఈఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 2085 బస్సులు నడుపగా రూ.9.13 కోట్లు ఆదాయం లభించిందన్నారు. అదేవిధంగా అన్నమయ్య జిల్లాలోని 5 డిపోల నుంచి 179 బస్సులు నడుపగా రూ.60లక్షలు ఆదాయం వచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈఏడాది భక్తులకు సౌకర్యంగా 300 బస్సు సర్వీసులను ఇప్పటివరకు నడపడం జరిగిందని, ఆసంఖ్యను ఈ సంవత్సరం 500 బస్సులకు పెంచాలని ఆదేశించారు. అదేవిధంగా ఇతర తీర్థయాత్రలు, విజ్ఞాన యాత్రల కోసం కూడా ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపేందుకు ప్రయత్నించాలన్నారు. ప్రతి కండెక్టర్,డ్రైవరు ఈపీకే, కేఎంపీఎల్ సాధించాలని చెప్పారు. అంతర్‌రాష్ట్ర బస్సు సర్వీసుల ఒప్పందం త్వరలో కుదరనుందని, పీలేరు డిపో నుంచి పది బస్సు సర్వీసులను పీలేరు డిపో పరిధిలోని పలు కేంద్రాల నుంచి బెంగుళూరుకు నడపనున్నట్లు తెలియజేశారు. రాష్ట్రానికి త్వరలో 500 కొత్త బస్సులు రానున్నాయని ప్రతి డిపోకు ప్రాధాన్యతను బట్టి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ఉండి బస్సులు నడవని మార్గాలను డిపో అధికారులు సర్వే చేయాలని ఆ మార్గాలలోను బస్సు సర్వీసులు నడపడానికి కషిచేద్దామని చెప్పారు. అత్యధిక ఈపీకే సాధించిన కండెక్టర్లను ఈసందర్భంగా ఈడీ సత్కరించారు. అనంతరం బస్టాండులో గల దుకాణాలను తనిఖీచేశారు. తనిఖీల్లో భాగంగా బస్టాండులో గల కార్గో కార్యాలయం తనిఖీచేసి కార్గో ఆదాయాన్ని పెంచాలని సూచించారు. బస్టాండులో గల క్యాంటీన్‌ను పరిశీలించి వంటగదిని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఎం రాము, డీఎం బండ్లకుమార్, సీఐ సుబ్బమ్మ, ప్రజా రవాణా సంస్థ ఉద్యోగులు పాల్గొన్నారు.

# తిరుమల భక్తులకు ఎమ్మెల్యే, ధ్వజారెడ్డిలు అల్పాహార విందు



**రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 18 ప్రభాతవార్త**

ఉమ్మడి జిల్లా జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి 21వ పాదయాత్రను పురస్కరించుకుని రైల్వేకోడూరు సరిహద్దు గ్రామం కుక్కలదొడ్డి కేశవరెడ్డి స్కూల్లో 2500 మందికి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో అల్పాహార విందును వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా అమర్‌నాథ్‌రెడ్డి తిరుమల యాత్ర సందర్భంగా భక్తులకు అల్పాహార విందు ఏర్పాటు చేయడం పూర్వజన్మ సుకృతమని రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పంజం సుకుమార్‌రెడ్డి, సుధాకర్‌రాజు, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, రమణారెడ్డి, మల్లు క్రిష్ణారెడ్డి, వెంకటరెడ్డి, వైసిపి ప్రముఖులు పాల్గొన్నారు.

# రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి పనులను పరిశీలించిన రైల్వే అధికారులు



**రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 18 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు పట్టణంలోని బుడుగుంటపల్లెకు వెళ్లే రైల్వే అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి పనులను సర్పంచ్ దార్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సంబంధిత రైల్వే అధికారులు మహ్మదుల్లా, సురేష్, ఎం.శ్రీనివాసులు, రమణరావు, నరసింహారెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, రైల్వేకోడూరు ప్రజలు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అండర్‌గ్రౌండ్ బ్రిడ్జి పనులకు భూమిపూజ చేస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో గుంతకల్ నుంచి వచ్చిన రైల్వే ఉన్నతాధికారులు ట్రాక్‌కు సంబంధించిన పనులను కొలతలతో పరిశీలించి సంబంధిత పనులను త్వరలోనే చేపడతామని వారు పేర్కొన్నారు. 26 గ్రామాలకు సంబంధించిన ఈ అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిని నిర్మిస్తే వేలాది మందికి రాకపోకలకు ఎంతో అనువుగా ఉంటుందని, ముఖ్యంగా కళాశాలకు, పాఠశాల లకు వెళ్లే విద్యార్థులకు ఎంతో ఉపయోగం ఉంటుందని సంబంధిత రైల్వే బోర్డుమెంబర్ భరత్‌కుమార్‌రెడ్డి, రైల్వే ఉన్నతాధికారలకు

# నందలూరు పోలీసుస్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్‌పి



**నందలూరు, డిసెంబరు 18 ప్రభాతవార్త**

నందలూరు పోలీసుస్టేషన్‌ను సోమవారం రాజంపేట డిఎస్‌పి విఎన్‌కె చైతన్య ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో ఉన్న రికార్డులను పరిశీలించారు. అలాగే సిబ్బంది పనితీరును ఎస్ఐ అబ్దుల్ జహీర్‌ను అడిగి తెలుసుకున్నారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచనలు జారీ చేశారు. ఆయనతో పాటు రాజంపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మంజునాథరెడ్డి పాల్గొన్నారు.

# భగవద్గీత పారాయణం

**గాలివీడు, డిసెంబర్ 18(ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని నాలుగు రోడ్ల కూడలి అన్నమయ్య సర్కిల్ వద్ద ఉన్న శ్రీ కోదండ రామాలయంలో గాలివీడు ఆలయాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. పవిత్ర మార్గశిర మాసం సందర్భంగా ప్రతి రోజూ భగవద్గీత పారాయణం సాయంత్రం 6.45 గంటల నుండి 7.45 గంటల వరకు జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమం తిరుపతి ఇస్కాన్ దాస భక్తులచే నిర్వహించబడుతున్నదన్నారు. కావున పిల్లలు, పెద్దలు ప్రతి ఒక్కరూ తప్పక ఈ పారాయణ మహాయజ్ఞంలో పాల్గొని ఆ శ్రీ కృష్ణుని కృపకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు. మరింత సమాచారం కొరకు 6303536096 చరవాణిలో సంప్రదించాలని తెలిపారు.

# విజ్ఞాన శాస్త్రస ప్రాజెక్టుల ప్రదర్శనతో విద్యార్థులలో శాస్త్రసీయ ఆలోచనలు



**సంబేపల్లె, డిసెంబరు 18, ప్రభాతవార్త:**

విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించడానికి విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శన తోడ్పడుతుందని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. సోమవారం ఉదయం సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శన (సైన్స్‌ఫెయిర్)లో భాగంగా పాఠశాలలో వివిధ రకాల ప్రాజెక్టుల నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి పోటీతత్వాన్ని పెంపొందుతుందన్నారు. అనంతరం జిల్లా సైన్స్ ఆఫీసర్ మార్ల ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టుల్లో ఉత్తమమైన 3 ప్రాజెక్టులను మండల స్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శన పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు ఉమాదేవి, రవిశంకర్, రెడ్డిశేఖర్, రామయ్య, నబీరసూల్, ఉపాధ్యాయులు విజయ సారథిరెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వేలాదిగా తరలివచ్చి భారీ ర్యాలీ

### న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తేనే విధుల్లో చేరతాం



**రాజంపేట అర్బన్, డిసెంబరు 18 ప్రభాతవార్త**

న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ మహిళా కార్మికులకు ఎన్ని నిర్బంధాలు పెట్టినా తగ్గేదే లేదని, అందరి నినాదం డిమాండ్ల సాధనేనని నినదించారు. సోమవారం రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని సుమారు 2 వేల మంది అంగన్వాడీ మహిళలు భారీ ర్యాలీ నిర్వహించారు. సమ్మెకు సిపిఐ మద్దతు పలికింది. ఎఐటియుసి, సిఐటియు సంఘాలు ర్యాలీకి మద్దతు పలికి పాల్గొన్నాయి. ఎర్రజెండాలతో ఆర్ఎస్‌రోడ్డు రెప రెపలాడింది. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎస్ రాయుడు, ప్రధాన కార్యదర్శి పి.రాధాకృష్ణ, రైతుసంఘం నేత రంగారెడ్డి, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి సికిందర్, రైతుసంఘం కార్యదర్శి దేవర, అంగన్వాడీ వర్కర్స్ జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మీ, కార్యదర్శి రమాదేవి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహాలు మాట్లాడుతూ 7 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి పాటుపడకపోగా ఇబ్బందులు సృష్టించే విధంగా రెచ్చగొట్టడం సరికాదన్నారు. రాజకీయ వేధింపులు సరికావన్నారు. అంగన్వాడి టీచర్ల విధులను సచివాలయ సిబ్బందితో చేయించేవిధంగా ప్రయత్నించడం శోచణీయమన్నారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సహకరించేందుకు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నేతలు జమాల్, రమణ, చంద్ర, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఈశ్వరమ్మ, విజయ, సిఐటియు నేతలు మణి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక దందాను అరికట్టాలి

**జమ్మలమడుగు, డిసెంబరు 18, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు మండలంలోని అంబవరం, గూడెం చెరువు, దానవులపాడు, గొరిగెనూరు మరియు గూడు మస్తాన్ దర్గా ప్రాంతాల నుంచి అధికార పార్టీ నాయకులు యథేచ్ఛగా ఇసుకను అక్ర మంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారని తక్షణమే అక్రమ ఇసుక దందాను అరికట్టాలని జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ అధికారి జి.శ్రీనివాసులుకు బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేకల ఆంజనేయులు మాట్లాడుతూ పెన్నానది పరివాహక గ్రామాల పరిధిలోని గ్రామాల పెన్నానదిలో బోర్లు వేసి తాగునీరు, సాగునీరు ద్వారా జీవనోపాధి పొం దుతున్నారని ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల ద్వారా భూగర్భ జలాలు ఇంకి పోయి మానవాళి మనుగడ ప్రమాదంలో పడే అవకాశం ఉందని తక్షణమే వనరు లు కాపాడాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఓరుగంటి పెద్దులయ్య, చెవిటి బాలస్వామి, సుబ్బగాళ్ల నరసింహులు పాల్గొన్నారు.

# రాయచోటి శ్రీవీరభద్రస్వామిని దర్శించుకున్న డా.యర్రపురెడ్డి ఎరుకలరెడ్డి

**రాయచోటి రూరల్, డిసెంబరు 18, ప్రభాతవార్త:**



ఉమ్మడి ఏపీ రాష్ట్ర శాసనసభకు,ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు చీఫ్ డాక్టర్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొంది హైదరాబాదులోని ఎమ్మెల్యేస్ కాలనీ, రిక్రియేషన్ సెంటరుకు అద్యక్షులుగా ఎన్నికైె ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ఉమ్మడి రాయచోటి నియోజకవర్గం నుంచి మొట్టమొదటి ఎమ్మెల్యే స్వర్గీయ ఎర్రపురెడ్డి ఆదినారాయణరెడ్డి మూడో కుమారుడు డా.ఎరుకలరెడ్డి రాయచోటి వీరభద్రస్వామిని సోమవారం ఉదయం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ పండితులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు.

# జగన్ పాలనలో అనారోగ్యశ్రీ అయిన ఆరోగ్యశ్రీ

**వేంపల్లె, డిసెంబర్ 18, ప్రభాతవార్త ః**



వైకాపా పాలనలో ఆరోగ్యశ్రీ పథకం అనారోగ్యశ్రీ పథకంగా తయారైందని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం వేంపల్లెలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం కాంగ్రెస్ మానస పథకం అన్నారు. పేదలకు కూడా ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్న సదుద్దేశంతో 2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎంతో సమర్థవంతంగా అమలు చేశారని, లక్షలాది మంది రోగులు పునర్జన్మ పొందారన్నారు. కానీ జగన్ పాలనలో నెట్‌వర్క్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ రోగులను చేర్చుకోవడం లేదన్నారు. ఆరు నెలలుగా పెండింగ్ బిల్లులు చెల్లించలేదన్నారు. రూ.1000కోట్లు పైగా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. 2013లో ప్యాకేజీ ధరలు నిర్ణయించారని, తరువాత పెంచలేదన్నారు. ప్యాకేజీ ధరలు పెంచాలని ఆసుపత్రులు డిమాండ్ చేస్తున్నా సమస్యలు పరిష్కరించలేదన్నారు.

# థర్డ్ డిగ్రీ ప్రయోగించడం వల్లనే కోర్టును ఆశ్రయించిన క్రిష్ణారెడ్డి

- రాజకీయ దురుద్దేశంతోనే లేనివారి పేర్లు చెప్పాలని ఒత్తిడి
- సునీత, రాజశేఖర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీలపై కేసు నమోదు

**పులివెందుల, డిసెంబర్ 18, ప్రభాతవార్త ః**



మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో వివేకా కుమార్తె సునీత, ఆమె భర్త రాజశేఖర్‌రెడ్డిలు రాజకీయ దురుద్దేశంతోనే లేని వారి పేర్లు చెప్పాలని బలవంతం చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన సీబీఐ ఎస్పీ రాంసింగ్ కూడా వీరితో కుమ్మక్కై థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, ఈ విషయమై అర్బన్ సీఐకి, జిల్లా ఎస్పీలకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో 2021లో కోర్టును ఆశ్రయించగా అప్పుడు సీఆర్పీ 1114/21 నమోదు చేయడం జరిగిందని, శుక్రవారం పులివెందుల కోర్టు వారిపై కేసు నమోదు చేయాలని పులివెందుల పోలీసులకు ఆదేశాలు ఇచ్చారని, ఈమేరకు కోర్టు ఆదేశ పత్రాలను పోలీసులకు అందించినట్లు వైఎస్ఆర్‌సీపీ లీగల్ అడ్వైజరు ఓబుళరెడ్డి అన్నారు. తన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివేకా హత్యకేసులో సీబీఐ అధికారి, వివేకా కుమార్తె, అల్లుడు బెదిరించడమే కాకుండా కొంతమంది పేర్లు చెప్పాలని పీఏ క్రిష్ణారెడ్డి పైన థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్నారు. హత్యకేసులో పులివెందులకు చెందిన కొందరు నాయకుల ప్రమేయం ఉందనేలా సాక్ష్యం చెప్పాలని, ప్రత్యేకించి అడిషనల్ ఎస్పీ రాంసింగ్ తన సొంత కేసుగా తీసుకుని తనకు అనుకూలంగా సాక్ష్యం చెప్పాలని ఒత్తిడి తేవడం వలనే విధి లేక ప్రైవేటు కేసు వేయడం జరిగిందన్నారు. న్యాయం చేయాలని అప్పట్లోనే ఎస్పీగా ఉన్న అన్బురాజన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రక్షణ కల్పించాలని పోలీసులను కోరినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కోర్టు ఆదేశాలతో క్రిష్ణారెడ్డికి న్యాయం జరగనుందన్నారు.

**- కోర్టు ఆదేశాలతో కేసు నమోదు ః**

క్రిష్ణారెడ్డి చేసిన ఫిర్యాదుతో కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు శుక్రవారం ఎఫ్ఐఆర్ నంబర్ 642/2023లో 352, 323, 330, 342, 348, 506, 195/ఎ, 166/ఎ (బి), 109 ఐపీసీ ఆర్/డబ్ల్యూ, 156(3) సీఆర్‌పీసీ కింద వివేకా కుమార్తె వైఎస్ సునీత, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సీబీఐ అడిషనల్ ఎస్పీ రాంసింగ్‌పైన పులివెందుల అర్బన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# మోడీ హయాంలో క్రీడారంగానికి అధిక ప్రాధాన్యత



**రాజంపేట అర్బన్, డిసెంబరు 18 ప్రభాతవార్త**

మోడీ హయాంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్రీడాకారులకు చేయూతనిచ్చి వారిలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పక్కా ప్రణాళికబద్ధంగా వ్యవహరిస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ అన్నారు. సోమవారం మన్నూరులోని పార్టీ కార్యాలయ ప్రాంగణంలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని క్రీడాకారులకు కబడ్డీ పోటీలను నిర్వహించారు. పోటీలను ప్రారంభించిన లోకేష్ మాట్లాడుతూ 15 జట్ల క్రీడాకారులు ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. క్రీడారంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని, కబడ్డీలో ప్రతిభ చాటిన ఉన్నత స్థానాలకు చేరే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు వై.సురేష్‌రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పి.క్రిష్ణయాదవ్, కార్యదర్శి సమ్మెట నరేంద్రరాజు, కిసాన్‌మోర్చ జోనల్ ఇన్‌చార్జి వెంకటరామరాజు, అసెంబ్లి కోకన్వీనర్ డాక్టర్ అరిగె రాంప్రసాద్, మైనార్టీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

### డిఎస్‌పి విఎన్‌కె చైతన్య

### రాజంపేటలో 26వ ఇంటర్ పాలిటెక్నికల్ స్పోర్ట్స్ మీట్



**రాజంపేట అర్బన్, డిసెంబరు 18 ప్రభాతవార్త**

విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ చాటితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రాజంపేట డిఎస్‌పి విఎన్‌కె చైతన్య పేర్కొన్నారు. సోమవారం ఆకేపాడు క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న రాజంపేట ప్రభుత్వ పాలికెట్నికల్ కళాశాలలో 26వ ఇంటర్ పాలిటెక్నిక్ అండ్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌ను డిఎస్‌పి చైతన్య ఎపిఎస్‌పిడిసిఎల్ రాజంపేట ఇఇ ఎన్.రాజశేఖర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కడప రీజియన్ పరిధిలోని 13 ప్రభుత్వ, ప్రైవేటు పాలికెట్నికల్ కళాశాలలో చదువుతున్న 362 మంది విద్యార్థులు పాల్గొన్న స్పోర్ట్స్ మీట్‌లో ప్రిన్సిపల్ డాక్టర్ వై.సుధాకర్‌తో కలిసి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నాయన్నారు. క్రీడల్లో ప్రతిభ చాటినట్లయితే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. క్రీడల్లో ఉన్నతస్థాయికి చేరితే దేశం తరపున ఆడే అవకాశం కూడా లభిస్తుందన్నారు. ఇది దేశాభివృద్ధికి పాటుపడినట్లేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మన్నూరు ఎస్ఐ బత్సవత్సలం, ఇజాజ్‌అహ్మద్, అనూప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఫీచర్లతో ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ



**రాయచోటి,డిసెంబర్18, ప్రభాత వార్త :**

జిల్లాలో నేటి నుండి కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పియస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ కి మరిన్ని మెరుగులు దిద్దుతూ డాక్టర్ వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య వ్యయపరిమితి ని రూ25లక్షలకు పెంచుతూ ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య శ్రీ పై మరింత అవగాహన కల్పిస్తూ సరికొత్త ఫీచర్లతో కూడిన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులు పంపిణీ సోమవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో లాంచనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ గిరీష పియస్ శాసనమండలి ఉపాధ్యక్షురాలు జాకియాఖానం, మదనపల్లె ఎమ్మెల్యే మహమ్మద్ నవాజ్ బాషా, జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, మున్సిపల్ చూర్మెన్ ఫయాజ్ బాష, వైస్ ఛైర్మెన్ ఫయజుర్ రహమాన్, జిల్లా ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్ డియంఅండ్ హెచ్‌ఓ కె కొండయ్య తదితరులు హాజరయ్యాయరు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ క్రింద 1059 వ్యాదులకు మాత్రమే ఉన్న పరిధిని 3257 వ్యాధులకు ప్రభుత్వం విస్తరించింది అని తెలిపారు. పేద మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. ఇకపై ఆరోగ్య శ్రీ కింద రూ25లక్షల వరకు ఉచిత వైద్యం అందేలా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని తెలిపారు. అన్నమయ్య జిల్లాకు సంబంధించి 4,61,553 అర్హులైన కుటుంబాలకు 2,91,245 కొత్త ఫీచర్లతో కూడిన ఆరోగ్య శ్రీ కార్డులను నేటి నుండి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.